



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 21, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## రైతుల సమాచారం దేశం దాటించారు: సీఎం రేవంత్

భూ భారతి బిల్లుపై చర్చలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- తెలంగాణ భూ రికార్డులను విదేశీ కంపెనీల చేతుల్లో పెట్టారు
- చెప్పలేని స్థాయిలో పోర్టల్ నిర్వహణ
- కంపెనీ అరాచకాలు భూ భారతి బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆ నేరాలకు శిక్ష వేయాలంటే చట్టాలన్నీ చదవాలి
- ధరణి కేసీఆర్ సృష్టి కాదు.. 2010లోనే ఒడిశాలో ఈ పోర్టల్
- ఆ పోర్టల్ నిర్వహించిందీ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీనే
- మేం తొందరపడి చర్యలు తీసుకుంటే భూ రికార్డులన్నీ క్రాష్ అయ్యేవన్న సీఎం
- తెలంగాణ రైతాంగానికి మేలు చేసేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి

2లో



## సాగులో సాంకేతికత పెంచండి..

- ఏఐ, రోబోటిక్ టెక్నాలజీలను విరివిగా వాడాలి
- దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక..
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ప్రొఫెసర్ జయశంకర్ అగ్రి వర్సిటీ వజ్రోత్సవాలు ప్రారంభం
- వర్సిటీ 60 ఏళ్ల సేవలను కొనియాడిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఉద్యాన పంటల సాగు పెరగాలి: మంత్రి తుమ్మల

హైదరాబాద్: దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవ సాయం వెన్నెముక లాంటిదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. వ్యవసాయ విద్య, పరిశోధనల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన

2లో



## మసీదు-మందిరాల రగడ వద్దు

### ఆర్ఎసఎస్ చీఫ్ భగవత్ వ్యాఖ్యలు

పుణే, డిసెంబరు 20: 'సామరస్యంతో కూడిన సమ్మిళిత సమాజమే ముద్దు. మసీదు-ఆలయాల రగడ వద్దు' అని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఆలయాలు, మసీదుల వ్యవహారరంపై

## 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. కేటీఆర్‌ను ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయరాదంది. కేసును యథావిధిగా దర్యాప్తు చేసుకోవచ్చంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కౌంటర్ దాఖలు చేయాలంటూ ఏసీబీకి, మునిసిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిశోర్‌కు నోటీసులు ఇచ్చింది.



- ఫార్ములా-ఈ రేసు కేసులో హైకోర్టు ఆదేశం
- క్వాష్ పిటిషన్‌పై విచారణ 27కు వాయిదా
- జరగని ఒప్పందానికి ముందే చెల్లింపులా?
- గవర్నర్ అనుమతి, దర్యాప్తు తర్వాతే ఎఫ్ఐఆర్
- కేటీఆర్ పాత్ర ఏంటన్నది దర్యాప్తులో తేలుతుంది
- విదేశీ సంస్థకు చెల్లింపుల్లో తీవ్రమైన ఉల్లంఘనలు
- రేస్‌లో లాభాలొస్తే స్పాన్సర్ వెళ్లిపోతారా..?: ఏజీ
- ఫార్ములా-ఈ రేస్‌తో రూ.110 కోట్ల లాభం
- 14 నెలల కిందటి అంశంపై ఇప్పుడు కేసా?
- అరెస్ట్ సహా తదుపరి ప్రొసీడింగ్స్‌పై స్టే ఇవ్వండి
- కేటీఆర్ తరఫున సుప్రీం న్యాయవాది సుందరం

తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. తమది రెగ్యులర్ బెంచ్ కానందున.. రెగ్యులర్ రోస్టర్ కలిగిన ధర్మాసనం ఎదుట లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసుల విచారణ రోస్టర్ కలిగిన జస్టిస్ కె.లక్ష్మణ్ సెలవులో ఉండడంతో ఈ పిటిషన్ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఎదుట శుక్రవారం విచారణకు వచ్చింది. క్వాష్ పిటిషన్‌పై

- మిగతా 2వ పేజీలో


## సెంటు భూమి ఆక్రమించినా తాటతీస్తా

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా
- కబ్జాలతో మొదలుపెట్టి వ్యవస్థలన్నీ ధ్వంసం
- భూములపైనే మాకు అత్యధికంగా ఫిర్యాదులు
- ధాన్యం విక్రయించిన 2గంటల్లోపే చెల్లింపులు
- కృష్ణా జిల్లా ఈడుపుగల్లు రెవెన్యూ సదస్సులో చంద్రబాబు భరోసా



మచిలీపట్నం/గంగూరు (కంకిపాడు): భూములు కబ్జా చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సెంటు భూమి కబ్జా చేసినా వారు జైలులో ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ధాన్యం విక్రయించిన గంట, రెండు గంటల్లోనే బిల్లులు చెల్లించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కృష్ణాజిల్లా ఈడుపుగల్లులో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులోను, పెనమలూరు మండలం గంగూరులో రైతులతో భేటీలోను ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం భూకబ్జాలతో మొదలుపెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని చంద్రబాబు

- మిగతా 2వ పేజీలో



## మాట ఇస్తున్నా.. ఒళ్లొంచి పనిచేస్తా..

- మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్
- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పార్వతీపురం/సాలూరు/సాలూరు రూరల్/మక్కువ: మాట ఇస్తున్నా.. ప్రజల కోసం ఒళ్లొంచి పనిచేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం సాలూరు మండలం సిరివర రోడ్డు పనులకు సంబంధించి మక్కువ మండలం బాగుజోల వద్ద శంకుస్థాపన చేశారు. తొలుత ఆయన సాలూరు నుంచి మండలంలో మామిడిపల్లి మీదుగా మక్కువ మండలం బాగుజోలకు చేరుకున్నారు.

- మిగతా 2వ పేజీలో

## జేపీసీకి జమిలి బిల్లులు

- తీర్మానాలను ఆమోదించిన పార్లమెంట్ ఉభయ సభలు
- 39 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ
- లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మందికి స్థానం
- కమిటీ చైర్మన్‌గా బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నియామకం



న్యూఢిల్లీ: 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' దిశగా మరో ముందడుగు పడింది. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ(129వ సవరణ) బిల్లు-2024, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల(సవరణ) బిల్లు-2024ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పరిశీలనకు సిఫార్సు చేయడానికి పార్లమెంట్ శుక్రవారం ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ రెండు వేర్వేరు తీర్మానాలను లోక్‌సభ, రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఉభయ సభలు ఈ తీర్మానాలను

- మిగతా 2వ పేజీలో



## వార్త మిర్రర్ దినపత్రిక ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్ మనవరాలి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న బద్దుల శ్రీధర్ యాదవ్ మిత్రబృందం

వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : మౌలాలి రైల్వే స్టేషన్ క్వార్టర్స్ ఫంక్షన్ హాల్ లో వార్త మిర్రర్ దినపత్రిక అధినేత( ఎడిటర్) బద్దుల శ్రీధర్ యాదవ్ మనవరాలి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన, యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, మిత్రులు,తడబోయిన శీను, సురపల్లి రాజేష్, చెరుపల్లి శ్రీనివాస్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బద్దుల శ్రీధర్ యాదవ్ బంధుమిత్రులు, పత్రిక ప్రతినిధులు ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు

# సాగులో సాంకేతికత పెంచండి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం.. రైతులకు మరింత చేరువయ్యేలా సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలను చాన్స్‌లర్ హోదాలో శుక్రవారం గవర్నర్ ప్రారంభించారు. వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ అల్దాస్ జానయ్యతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రా లని అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. 2047 నాటికి వ్యవసాయ రంగంలో విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గడిచిన 60 ఏళ్లుగా వర్సిటీ అసమాన సేవలందిస్తూ.. సోనామసూరి, తెలంగాణ సోనా వంటి ఎన్నో కొత్త వంగడాలను అభివృద్ధి చేసిందని కొనియాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అధునాతన సాంకేతికతలను వ్యవసాయ రంగంలోకి విస్తృతంగా తీసుకురావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మారేలా శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు.

**ఉద్యానవన పంటల సాగు పెరగాలి: తుమ్మల**

రాష్ట్రంలో వరి, పత్తి, మిరప పంటల సాగును తగ్గించి.. కూరగాయలు, ఆయిల్‌పామ్, ఇతర ఉద్యాన పంటల సాగు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతాంగానికి సూచించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కిసాన్ మేళాలో ఆయన ప్రసంగించారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రులు రావాలని ఆకాంక్షించారు. శాస్త్రవేత్తలు వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులకు పంటల సాగును సూచించాలని కోరారు. ప్రతి వ్యవసాయ కళాశాల పరిధిలో ఒక 'మోడల్ అగ్రికల్చర్ ఫార్మ్'ను అభివృద్ధి చేయాలని సూచించారు. నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్ మాట్లాడుతూ.. తెలంగాణలో నీటి పారుదల సౌకర్యం పెరగటంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా పెరిగిందని.. అదే సమయంలో కూరగాయలు, ఉద్యాన పంటలు, పప్పు ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని తెలిపారు.

# రైతుల సమాచారం దేశం దాటించారు: సీఎం రేవంత్

హైదరాబాద్: 'ధరణి పోర్టల్ అద్భుతమని, అమృతమని చెప్పారు. కానీ ఆ పోర్టల్ నిర్వహించిన కంపెనీ అరాచకాలు, దుర్మార్గం, దురాగతాలు చెప్పలేని స్థాయిలో ఉన్నాయి. కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను ఉల్లంఘించారు. ప్రభుత్వ ఆఫీసుల్లో ఉండి ధరణి పోర్టల్ నిర్వహించాలనే నిబంధనను పట్టించుకోలేదు. యజమానులు మారినప్పుడు ప్రభుత్వానికి ముందస్తు సమాచారం ఇవ్వాలన్న అంశాన్ని పక్కన పెట్టారు. బెంగళూరు, విజయవాడ, గుర్‌గావ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఉండి తెలంగాణ భూముల క్రయ, విక్రయ లావాదేవీలు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని భూముల వివరాలను విదేశీ కంపెనీల చేతుల్లో పెట్టారు. రైతాంగ సంపూర్ణ సమాచారాన్ని దేశం దాటించారు. రైతుల భూమి డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, టెలిఫోన్ నంబర్లు దేశం దాటి వెళ్లిపోయాయి. ఇది తీవ్రమైన నేరం. దీనికి ఏ స్థాయిలో శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నింటినీ చదవాల్సిన పరిస్థితి..'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'విదేశాల నుంచి కూడా లావాదేవీలు నిర్వహించారేమో ఇప్పుడు పరిశీలించాలి. భూముల రిజిస్ట్రేషన్లు రాత్రి 9 గంటల నుంచి ఉదయం వరకు కూడా చేశారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఖూనీ చేసి ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..'అని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం శాసనసభలో భూభారతి బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'తెలంగాణలో ప్రతి సమస్య భూమితో ముడిపడి ఉంది. అన్ని పోరాటాలు భూమి చుట్టూనే పరిభ్రమించాయి. పటేల్%-%పట్వారీ వ్యవస్థ రద్దుకు కూడా భూసంబంధిత ఫిర్యాదులే కారణం. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మేలు జరిగేలా పాలకులు భూమి చట్టాలను రూపొందించారు. అయితే తెలంగాణ ఏర్పాటైన తర్వాత ధరణి పేరుతో తానో అద్భుత సాంకేతిక నైపుణ్య ఆవిష్కరణ చేశానని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. 80 వేల పుస్తకాలు చదివిన అనుభవాన్ని రంగరించి తయారు చేశానని చెప్పడంతో నిజంగానే భూమి సమస్యలు పరిష్కారమవుతాయేమోనని నేను కూడా ఓ సందర్భంలో భ్రమకు లోనయ్యా. కానీ ధరణి కేసీఆర్ సృష్టి కాదు.. 2010లోనే ఒడిశా రాష్ట్రంలో ఈ ధరణి పేరుతో భూ లావాదేవీలను నిర్వహించారు. ఆ పోర్టల్ నిర్వహించింది కూడా ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీనే. తెలంగాణలోనూ ధరణి పోర్టల్ ఆ సంస్థకే ఇచ్చారు. నాలుగేళ్ల తర్వాత కాగ్ ఈ కంపెనీ నిర్వాకం బయటపెట్టింది. ఎన్ఐసీ లాంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను పక్కన పెట్టి, ఆ కంపెనీని తెచ్చి అద్భుతాన్ని, అమృతాన్ని సృష్టించామని కేసీఆర్ చెప్పారు. ఈ లోపభూయిష్ట సాంకేతిక నైపుణ్యాన్ని తెలంగాణ ప్రజలపై ఎందుకు రుద్దారో తెలియాలి'అని రేవంత్ అన్నారు.

# మసీదు–మందిరాల రగడ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న వివాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే.. ఏ వివాదాన్నీ నేరుగా ఆయన ప్రస్తావించలేదు. 'అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత.. పలు ప్రాంతాల్లో కొందరు ఇలాంటి వివాదాలనే తెరమీదికి తెస్తూ.. హిందువులకు నాయకులుగా ఎదగాలని భావిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని పుణేలో జరిగిన ఓ కార్యక్రమంలో 'భారత్ విశ్వగురు' అనే అంశంపై భగవత్ ప్రసంగించారు. సమ్మిళిత సమాజం దేశానికి అవసరమని పేర్కొన్నారు. 'దేశం సామరస్యంతో కలిసి జీవించగలదని ఈ ప్రపంచానికి చూపించాల్సిన అవసరం ఉంది. రామకృష్ణ మఠంలో క్రిస్మసను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. హిందువులుగా ఇలాంటివి మనకే సాధ్యం. చాలా కాలంగా ఈ దేశ ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారు. ఈ సామరస్యాన్ని ప్రపంచానికి చూపేందుకు.. మనం ఒక నమూనాగా మారాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత చాలా మంది కొత్త కొత్త ప్రదేశాల్లో ఇలాంటి అంశాలనే తెరమీదికి తెస్తున్నారని, కానీ.. ఇది ఆమోదయోగ్యం కాదని తెలిపారు. 'ఎవరు మైనారిటీ.. ఎవరు మెజారిటీ? ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానులే. ఎవరి విశ్వాసాలను వారు అనుసరించవచ్చు' అని భగవత్ అన్నారు. భగవత్ వ్యాఖ్యలపై అఖిలేశ్ యాదవ్ మండిపడ్డారు. పెట్టాల్సిన చిచ్చు పెట్టి.. ఇప్పుడు ఏమీ తెలియనట్టు ముచ్చట్లు చెబుతున్నారని, ఇకపై తవ్వకాలు వద్దని పిలుపునిస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# జేపీసీకి జమిలి బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

31 మందిని నియమించనున్నట్లు కేంద్రం తొలుత వెల్లడించింది. కానీ, కీలకమైన ఈ బిల్లులపై విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరపాల్సి ఉన్న దృష్ట్యా 39 మందిని నియమించాలని నిర్ణయించింది. వివిధ పార్టీ ల ఎంపీలు సైతం జేపీసీలో చేరడానికి ఆసక్తి చూపారు. ఈ కమిటీ చైర్మన్‌గా బీజేపీ ఎంపీ పి.పి.చౌదరిని నియమించారు. కేంద్ర మాజీ మంత్రులు అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, పి.పి.చౌదరి, మనీశ్ తివారీతోపాటు ప్రియాంకగాంధీ వాద్రా, బన్సూరీ స్వరాజ్, సంబిత్ పాత్రా, హరీశ్ బాలయోగి తదితరులను జేపీసీ సభ్యులుగా నియమించారు.దవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు, పార్టీ ఫ్లోర్ లీడర్ వి.విజయసాయిరెడ్డిని జేపీసీ సభ్యుడిగా నియమిస్తూ రాజ్యసభ సెక్రటేరియేట్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యసభ నుంచి జేపీసీలో చోటు దక్కిన వారి పేర్లను చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. విజయసాయిరెడ్డితో పాటు ఘన్‌శ్యామ్ తివారీ, భువనేశ్వర్ కలిత, కవిత పాటిదార్, సంజయ్ కుమార్ ఝా, రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా, ముకుల్ బాలకృష్ణ వాస్నిక్, సాకేత్ గోఖలే, పి.విల్సన్, సంజయ్‌సింగ్, మానస్ రంజన్ మంగరాజ్, డాక్టర్ కె.లక్ష్మణ్ జేసీపీలో సభ్యులుగా ఎంపికయ్యారు. తెలంగాణకు సంబంధించి బీఆర్ఎస్ నుంచి కేఆర్ సురేబ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసార్యథి, దీవకొండ దామోదర్‌రావు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జేపీసీలో ఒక్కరికైనా చోటు దక్కుతుందని ఆశించిన బీఆర్ఎస్‌కు భంగపాటు ఎదురయ్యింది. ఆంధ్రప్రదేశ్ నుంచి విజయసాయిరెడ్డి, హరీశ్ బాలయోగి, తెలంగాణ నుంచి కె.లక్ష్మణ్ జేపీసీకి నామినేట్ అయ్యారు.

**ఎన్డీయే నుంచి 22, ఇండియా నుంచి 10 మంది**

జేపీసీలో బీజేపీ నుంచి 16 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురుకి అవకాశం కల్పించారు. అలాగే సమాజ్‌వాదీ పార్టీ (2), తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(2), డీఎంకే(2), వైఎస్సార్‌సీపీ(1) శివసేన(1), టీడీపీ(1), జేడీ%-%యూ(1), ఆర్ఎల్డీ(1), ఎల్‌జేఎస్పీ%-%ఆర్‌వీ(1), జేఎస్పీ(1), శివసేన%-%ఉద్ధవ్(1), ఎన్సీపీ%-%శరద్ పవార్(1), సీపీఎం(1), ఆమ్ ఆద్మీ పార్టీ(1)కి సైతం స్థానం కల్పించారు. అధికార ఎన్డీయే నుంచి 22 మంది, విపక్ష ఇండియా కూటమి నుంచి 10 మంది జేపీసీని నామినేట్ అయ్యారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన తీర్మానం ప్రకారం జాయింట్ పార్లమెంటరీ కమిటీ తన నివేదికను వచ్చే ఏడాది జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చివరి వారానికి సంబంధించిన మొదటి రోజు నాటికి లోక్‌సభకు సమర్పించాల్సి ఉంటుంది.

గొప్ప గౌరవంగా భావిస్తున్నా: విజయసాయిరెడ్డి

"జమిలి ఎన్నికల బిల్లుకు సంబంధించి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నామినేట్ కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, పాలనా సామర్థ్యాన్ని పెంచడానికి, మన రాజకీయ నాయకుల జవాబుదారీతనాన్ని నిలబెట్టడానికి, జాతీయ ప్రయోజనాలకు తోడ్పడతానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నా" అంటూ విజయసాయిరెడ్డి గురువారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**జమిలిని కచ్చితంగా వ్యతిరేకిస్తాం: జైరామ్ రమేశ్**

జమిలి ఎన్నికలను కచ్చితంగా వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇలాంటి ఎన్నికలు దేశ రాజ్యాంగ మౌలిక స్వరూపానికే విరుద్ధమని తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్య వ్యతిరేక, సమాఖ్య వ్యతిరేక ఎన్నికలు మనకు అవసరం లేదని అన్నారు. జమిలి బిల్లులు నెగ్గాలంటే లోక్‌సభలో 272 మంది సభ్యుల మద్దతు అవసరమని చెప్పారు. అంతబలం మోదీ ప్రభుత్వానికి లేదని, బిల్లులు ఆమోదం పొందడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

# సెంటు భూమి ఆక్రమించినా తాటతీస్తా

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. "భూమి విషయంలో ప్రజలు సున్నితంగా ఆలోచిస్తారు. అయినా.. గత ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలపై రాజముద్ర కాకుండా జగన్ ఫొటో ముద్రించింది. సరిహద్దు రాళ్లపైనా ఆయన బొమ్మ వేశారు. మన భూమి పత్రాలపై ఆయన బొమ్మ ఏంటి? వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారు. వాటి పరిస్థితి చూస్తూ, నిద్రలేని రాత్రులను గడపాల్సి వస్తోంది" అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రశాంతంగా నవ్వుతూ జీవించే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. "గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పాలుచేసిన ఘటనలపై నావద్దకు ఇప్పటివరకూ లక్షా యాభై ఏడువేల అర్జీలు వచ్చాయి. భూములపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో భూకబ్జాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా ఉన్నాయి. 22ఏ పేరుతో చాలామంది భూములు లాక్కున్నారు. బాధితులు కోల్పోయిన భూములన్నీ తిరిగి వారికి దక్కేలా చేస్తాం. హైదరాబాద్ మాదిరిగా కాకుండా మన రాష్ట్రంలో భూములకు స్పష్టమైన రికార్డులను బ్రిటిష్ పాలకులు తయారుచేశారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే పేరుతో రికార్డులను తారుమారు చేసి ప్రజలను ఇబ్బందుల పాల్జేశారు" అని చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే.....

**ఫిర్యాదు లేదంటే బాగా పనిచేసినట్టు!**

"రెవెన్యూ సదస్సుల్లో ఈ పది రోజుల్లోనే 95,263 దరఖాస్తులు వచ్చాయి. మూడు లక్షల మంది పాల్గొన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో తేడాలు పరిష్కరిస్తాం. వారసుల పేర్లు సరిగా ఉండేలా చూసి, అన్నీ సరిచేసే రైతుకు పట్టాదారు పాస్‌బుక్ ఇస్తాం. పాసుపుస్తకంపై క్యూ ఆర్ కోడ్, జియో ట్యాగింగ్‌తో భూమి వివరాలు తెలుసుకునే అవకాశం కల్పిస్తాం. భూమికి సంబంధించిన ఫిర్యాదులు రాలేదంటే అధికారులు సక్రమంగా పనిచేసినట్టు! ఒకవేళ ఫిర్యాదుల పరిష్కారం కాకుంటే ఆ సమస్య పరిష్కారం కాలేదని స్పష్టంగా చెప్పాలి.. ఎలా పరిష్కరించాలో మార్గాలు అన్వేషించాలి"

**అన్నదాతను అగ్రస్థానంలో నిలుపుతాం: 'ఎక్స్'లో సీఎం**

"మన బలం వ్యవసాయం. దాన్ని మరింత బలోపేతం చేస్తాం. అన్ని రకాలుగా అండగా ఉంటాం. ఆధునిక వ్యవసాయాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించడం ద్వారా అన్నదాతను అగ్రస్థానంలో నిలుపుతాం. సాంకేతికతను చేరువ చేసి, రైతులకు సాగు ఖర్చులు తగ్గిస్తాం. గంగూరులో రైతులతో మాట్లాడాను. ధాన్యం సేకరణ విధానంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నాను. మరింత లబ్ధి చేకూర్చడానికి ఏం చేయాలనే దానిపై వారి అభిప్రాయాలు తీసుకున్నాను. ఖరీఫ్‌లోఇప్పటివరకు 19,90,945 టన్నుల ధాన్యసేకరించాం. 3 లక్షల మంది రైతులకు రూ.4,584 కోట్లను 48 గంటల్లోనే చెల్లించాం. మాది రైతు అనుకూల ప్రభుత్వం" అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

**చివరి సమస్య పరిష్కారమయ్యే వరకూ సదస్సులు కొనసాగుతాయి : అనగాని**

భూసమస్యలు మొత్తం పరిష్కారమయ్యే వరకూ రెవెన్యూ సదస్సులు కొనసాగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భూములను ఆక్రమించుకుని దందాలు కొనసాగించారనీ, ఇటీవల ప్రభుత్వం స్వీకరించిన దరఖాస్తులలో 65 శాతం రెవెన్యూ విభాగానికి సంబంధించినవేనన్నారు. 15 శాతం శాంతిభద్రతలకు సంబంధించినవన్నారు. కూటమి ప్రభుత్వం గతంలో రీ సర్వే జరిగిన భూములన్నింటినీ మళ్లీ సర్వే చేయిస్తుందనీ, ప్రతి అర్జీదారునికీ న్యాయం చేస్తామనీ, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసర విచారణ చేపట్టాలని ఉదయం 10.30 గంటలకు కేటీఆర్ తరపు న్యాయవాదులు ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు కోరారు. లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణకు ధర్మాసనం అనుమతించింది.మధ్యాహ్నం 3.30 గంటలకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం కేటీఆర్ తరపున వాదనలు ప్రారంభించారు. కేవలం రాజకీయ, వ్యక్తిగత కుట్ర కారణంగానే ఈ కేసు పెట్టారని ఆరోపించారు. 'హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు, దేశంలోనే ఫార్ములా–ఈ రేస్ నిర్వహించిన తొలి నగరంగా నిలిపేందుకు అప్పటి ప్రభుత్వం కృషి చేసింది. అందులో భాగంగానే మూడు పక్షాల మధ్య మొదటి ఒప్పందం జరిగింది. ఈ రేసుకు ప్రజల్లో ఆసక్తి ఉంది. రూ.వందల కోట్ల వ్యాపారం జరిగింది. 9వ సీజన్ తర్వాత 10వ సీజన్ నిర్వహించే నాటికి స్పాన్సర్ వెనక్కి తగ్గడంతో రూ.కోట్లు వెచ్చించి చేసిన ఏర్పాట్లు వృథా కారాదని, ఈవెంట్ కుప్పకూలిపోకూడదని, హైదరాబాద్ ఖ్యాతి నిలబడాలని, ఫార్ములా రేస్ నిర్వహించిన అంతర్జాతీయ నగరంగా గుర్తింపు పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే స్పాన్సర్‌గా ముందుకొచ్చి రెండో ఒప్పందం చేసుకుంది. పిటిషనర్ వ్యక్తిగతంగా లబ్ధి పొందినట్లు, నిధులు దుర్వినియోగం చేసినట్లు ఎక్కడా లేదు. ఏమైనా విభేదాలు ఉంటే ఒప్పందంలో ఆర్బిట్రేషన్ క్లాజ్ ఉంది. కాబట్టి ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు ఎఫ్ఐఆర్‌లో లేదు.మరోవైపు 14 నెలల కింద జరిగిన వ్యవహారానికి ఇప్పుడు కేసు పెట్టడం ఏంటి? 'లలిత కుమారి' 'చరణ్‌సింగ్' తీర్పుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం తీవ్రమైన కేసు నమోదులో జాప్యం ఉంటే ప్రాథమిక దర్యాప్తు చేయాలి. ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో ప్రాథమిక దర్యాప్తు ఎక్కడ ఉంది.

# మాట ఇస్తున్నా.. ఒళ్లొంచి పనిచేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనలో పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల రోడ్ల పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సిరివరకు రూ. 9.50 కోట్లతో నిర్మించనున్న 9 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జోరున వర్షం కురుస్తున్నా.. బురదలో కిలోమీటరు వరకు నడుచుకుంటూ కొండపై ఉన్న చిలక మెండంగి గ్రామానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో కొద్దిసేపు పర్యటించారు. స్థానికులతో కలిసి థింసా నృత్యం చేశారు. అనంతరం తిరిగి ఆయన బాగుజోలకు చేరుకున్నారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో గిరిజనుల కష్టాలు తెలుసుకోవడానికే వచ్చా. రాష్ట్రంలో బీటీ,సీసీ రోడ్లతో పాటు వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాలు తదితర వాటి నాణ్యతపై ప్రజలు గట్టిగా నిలబడాలి. నాణ్యతపై ప్రజలు ప్రశ్నిస్తే కలెక్టర్ మరింత చురుగ్గా పనిచేయడానికి వీలుంటుంది. సిరవర రోడ్డు పనులను డిప్యూటీ సీఎం షేషి నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తాం' అని పవన్ అన్నారు.

**ఏ కష్టమొచ్చినా తెలియజేయాలి..**

' ప్రజల సంక్షేమం కోసం నాతో పాటు పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, నేను ఉన్నాం. మేమంతా కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. యువతకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. గిరిజన యువత వివిధ నైపుణ్యాల సాధనకు కృషి చేయాలి. నైపుణ్యాలు సాధిస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. మన్యంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం దృష్టికి తేవాలి.' అని డిప్యూటీ సీఎం అన్నారు.

**ఆ నిధులు ఏం చేశారో?**

' గత ప్రభుత్వం మద్యంపై 25 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. మూడు జిల్లాల్లో వివిధ ఆస్తులు తాకట్టు పెట్టి 15 వేల నుంచి 20 వేల కోట్ల వరకు రుణాలు తెఇచ్చారు. అయినా గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేయలేకపోయారు.. వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది.' అని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

**నిధుల సమస్య ఉన్నా..**

'ప్రతి రెండు నెలలకొకసారి మన్యం ప్రాంతాల్లో పర్యటిస్తా. క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తా. సీఎం చంద్రబాబునాయుడుతో చర్చించి ఉపాధి హామీ పథకం కింద రూ.రూ.46 కోట్లతో అల్లూరి, పార్వతీపురం జిల్లాల్లో 19 పంచాయతీలకు రోడ్లు మంజూరు చేశాం. నిధులకు కొంత ఇబ్బంది ఉన్నా.. కేంద్రం నుంచి ఉపాధి హామీ నిధులు తెచ్చి రోడ్ల నిర్మాణాలకు చేస్తున్నాం. కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు పార్వతీపురం మన్య జిల్లా సవర సంస్కృతి పెయింటింగ్ అందించా.' అని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం పనసభద్ర, పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాలకు రూ.4 కోట్ల మేర చెక్కును ఉపముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

**గిరిజనుల సంక్షేమం కోసం..**

గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 'డోలీమోతలకు స్వస్తి పలకడానికి కరడవలసలో కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటు చేశాం. గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేస్తున్నాం. ఫీడర్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చాం.' అని తెలిపారు.

# ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకున్న కొండమల్లేపల్లి పోలీసులు

**సుమారు 10 లక్షల విలువ చేసే 17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**జల్సాలకు చెడు వ్యసనాలకు బానిసై రాత్రి సమయంలో దొంగతనం**

**సాంకేతిక పరిజ్ఞానంతో దొంగల ముఠాను పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపిన డిఎస్పి**



కొండమల్లేపల్లి డిసెంబర్ 20 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసి సుమారు పది లక్షల విలువచేసే 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న దేవరకొండ డిఎస్పి గిరిబాబు, కొండమల్లేపల్లి సిఐ. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ కొండమల్లేపల్లి చింతపల్లి గుడిపల్లి దేవరకొండ ప్రాంతాలలో వరుస బైక్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు దేవరకొండ డిఎస్పి గిరిబాబు నేతృత్వంలో కొండమల్లేపల్లి సీఐ ఎస్ఐ వారి ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో వరుస బైకు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను గుర్తించారు. శుక్రవారం నాడు నమ్మదగిన సమాచారం మేరకు వాహనాల తనిఖీల్లో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన భక్తోజు శివ, గౌతమ్,వరికుప్పల అశోక్ సురకారపు శివ లను పట్టుకొని కొత్త విషయాలు బయటకు వచ్చాయని పోలీసు వారు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఈ బైక్ దొంగల ముఠాను విచారించగా ఈ దొంగలు ఓ ముఠాగా ఏర్పడి జల్సాలకు చెడు వ్యసనాలకు బానిసై రాత్రి సమయంలో ఇంటిముందు, సెల్లార్లలో పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను ఎంచుకొని వారి వద్ద ఉన్న ఫేక్ తాళం చెవితో ద్విచక్ర వాహనాలను దొంగిలించారని పోలీసు వారు తెలిపారు. అదేవిధంగా కొండ మల్లేపల్లి గుడిపల్లి దేవరకొండ చింతపల్లి మాడుగుల యాచారం పలు మండలాల్లో సుమారుగా 17 ద్విచక్ర వాహనాలను దొంగిలించారని వారిని పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి వారి వద్ద నుండి సుమారు పది లక్షలు విలువచేసే 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ కేసు చేదాల్లో ఎంతో చాకజాఖ్యంగా వ్యవహరించి నిందితులను శోధించి పట్టుకున్న కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ ఎస్సై రామ్మూర్తి నరసింహులు క్రైమ్ సిబ్బంది హేమ్ల నాయక్ భాస్కర్ వెంకటేష్ శేఖర్ రెడ్డి హెూంగార్డు లక్ష్మయ్య రమేష్ లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించి రివార్లను అందజేశారనీ దేవరకొండ డిఎస్పి గిరిబాబు తెలిపారు.



**వార్త మిర్రర్ దినపత్రిక ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్ మనవరాలి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న బద్దుల శ్రీధర్ యాదవ్ మిత్రబృందం**

వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : మౌలాలి రైల్వే స్టేషన్ క్వార్టర్స్ ఫంక్షన్ హాల్ లో వార్త మిర్రర్ దినపత్రిక అధినేత( ఎడిటర్) బద్దుల శ్రీధర్ యాదవ్ మనవరాలి డోలా రోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన, యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, మిత్రులు,తడబోయిన శీను, సురపల్లి రాజేష్, చెరుపల్లి శ్రీనివాస్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బద్దుల శ్రీధర్ యాదవ్ బంధుమిత్రులు, పత్రిక ప్రతినిధులు ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ పై అమిత్ వ్యాఖ్యలకు ఫెడరేషన్ ఖండన

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్20: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఖండించింది. పార్లమెంటులో అమిల్షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని తప్పుబట్టింది. ఈ మేరకు టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ హెూంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. ఎస్సీ,ఎస్టీలు,బీసీలు,మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏదిపడితే అది రాజ్యాంగసభలో మాట్లాడటం అమిత్ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడే కాకుండా జర్నలిస్టు కూడా అని గుర్తు చేశారు. దేశంలో కులం,మతం,ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. పలుపత్రికలను స్థాపించిన అంబేద్కర్ తన జీవితాన్ని దేశంలోని పేదల జీవితాల ఉద్ధరణకు అంకితం చేశారని అభిప్రాయపడ్డారు. దేశ రాజధానిలోని పార్లమెంట్ ప్రతినిధులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు.

## శాసనసభలో దళిత స్పీకర్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారశైలిని ఖండించిన ఓయూ విద్యార్థి జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20.... తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో భూ భారతి బిల్లు పై చర్చ సమయంలో స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాగితాలు విసిరి వేయడంను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నోముల శేషు, అధికార ప్రతినిధి కొమ్మనబోయిన సైదులు యాదవ్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ లు మాట్లాడుతూ ఒక దళిత స్పీకర్ పై కాగితాలు విసిరి వేయడం చాలా దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ రెడ్డి అగ్రకుల దురాహంకార చర్యలు మానుకోవాలని స్పీకర్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని లేనియెడల తెలంగాణ సమాజం నిన్ను తరిమికొడుతుందని హెచ్చరించారు. భూభారతి తీసుకొని రావడం వలన బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసినటువంటి ప్రభుత్వ భూములు వెలుగులోకి వస్తాయని ఆ నాయకుల అవినీతి అక్రమాలన్నీ బయటపడతాయని భూభారతి కాగితాలను చించివేసి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. వీరని తక్షణమే సస్పెండ్ చేసి వీరి యొక్క శాసనసభ సభ్యత్వాలను కూడా రద్దు చేయాలని చెప్పేసి కోరుతున్నాం త్వరలో ఓయూ జేఏసీ తరుపున గవర్నర్ ను ఎమ్మెల్యేల శాసన సభ సభ్యత్వం ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ నోముల శేషు, అధికార ప్రతినిధి కొమ్మబోయిన సైదులుయాదవ్,



టీడీఎస్ఎఫ్ ఫౌండర్ అండ్ స్టేట్ ప్రెసిడెంట్ విజయ్ నాయక్,యూత్ కాంగ్రెస్ ఓయూ జేఏసీ నాయకులు వెంకట్, భగత్ సింగ్,వెంబటి అఖిల్, తరుణ్, శంకర్,వంశీ తదితర విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రియాంకగాంధీని కలిసిన ఎంపి అనిల్ కుమార్ యాదవ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20 ...ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, నాయనడ్ ఎంపీ ప్రియాంక గాంధీని రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా ప్రియాంక గాంధీని కలిశారు.

## అసెంబ్లీలో భూభారతి బిల్లు చర్చ లో పేపర్లను చింపేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీరుపై మండిపడ్డ విద్యార్థి నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20.. తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో భూ భారతి బిల్లు పై చర్చ సమయంలో స్పీకర్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాగితాలు విసిరి వేయదాన్ని ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నోముల శేషు, అధికార ప్రతినిధి కొమ్మనబోయిన సైదులు యాదవ్, టీడీఎస్ఎఫ్ అధ్యక్షులు విజయ్ నాయక్ లు మాట్లాడుతూ ఒక దళిత స్పీకర్ పై కాగితాలు విసిరి వేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ రెడ్డి నీ అగ్రకుల దురాహంకార చర్యలు మానుకోవాలని స్పీకర్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని లేనియెడల తెలంగాణ సమాజం నిన్ను తరిమికొడుతుందని హెచ్చరించారు. భూభారతి తీసుకొని రావడం వలన బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసినటువంటి ప్రభుత్వ భూములు వెలుగులోకి వస్తాయని ఆ నాయకుల అవినీతి అక్రమాలన్నీ బయటపడతాయనే భూభారతి కాగితాలను చించివేసి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేసి వీరి యొక్క శాసనసభ సభ్యత్వాలను కూడా రద్దు చేయాలని చెప్పేసి కోరుతున్నామన్నారు. త్వరలో ఓయూ జేఏసీ తరుపున గవర్నర్ గారిని కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల శాసన సభ సభ్యత్వం ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం




జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఓయూ జేఏసీ నాయకులు వెంకట్, భగత్ సింగ్,వెంబటి అఖిల్, తరుణ్, శంకర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.





## తూర్పుపల్లిలో అతివేగంతో కారు ఢీకొట్టడంతో మహిళ మృతి

దేవరకొండ డిసెంబర్ 20 వార్తా మిర్రర్ : దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు కారు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం తూర్పు పల్లి గ్రామంలో శుక్రవారం నాడు సాయంత్రం 8 గంటల సమయంలో 167 జాతీయ రహదారిపై దేవరకొండ నుండి కల్వకుర్తి వెళ్తున్న టీఎస్ 07 హెచ్జెడ్ 5522 నెంబర్ గల కారు అతివేగంతో తూర్పుపల్లి గ్రామానికి ఎస్సీ కాలనీకి చెందిన అంకూరి ఎల్లమ్మ (60) రోడ్డు దాటుతూ ఉండగా అతివేగంతో వచ్చిన కారు ఢీకొట్టడంతో ఎల్లమ్మ అక్కడ కక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు. కారు నడిపిన వారిలో ఇద్దరు యువకులు ఇద్దరు మహిళలు ఉన్నట్లు స్థానికులు తెలుపగా కారులో ఉన్న వారందరూ పూర్తిగా మద్యం మత్తులోనే ఉన్నారని వారికి ఎటువంటి ప్రస్తుత మతిస్థిమితం లేకుండా ఉన్నారని స్థానిక ప్రత్యేకసాక్షులు తెలియజేశారు. ప్రమాదానికి కారణమైన ఆ నలుగురు వివరాలు మాత్రం పూర్తిగా ఇంకా తెలియాల్సి ఉంది. స్థానికులు పోలీసు వారికి సమాచారం ఇవ్వగా దేవరకొండ ఎస్సై రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

## డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో అంతర్జాతీయ సదస్సు

**ప్రస్తుతం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో సవాళ్లు ఆవిష్కరణలపై అంతర్జాతీయ సదస్సు**






సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20. : విద్య, పరిశోధనా రంగాల్లో సాంకేతిక ఆధారంగా సంస్కరణలు తీసుకురావాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అన్నారు. పునరుత్పాదక వనరుల ద్వారా సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "ప్రస్తుతం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లో సవాళ్లు %-% ఆవిష్కరణలు" అనే అశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పరిశోధకులు పలు అంశాలపై చర్చించి పరిష్కారాలు సూచించాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ ల ను అనుసంధానం చేయటం ద్వారా సత్వర, సుస్థిర పరిష్కారాల దిశగా ఆలోచించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎలక్ట్రికల్ విభాగం అత్యంత ప్రాధాన్యమైన విభాగమని... విద్యుత్తు లేని సమాజాన్ని 5నిమిషాలు కూడా ఊహించలేమని ప్రొఫెసర్ కుమార్ వివరించారు. విద్యుత్తు వాహనాల ఉత్పత్తి, వాడకం పెద్ద ఎత్తున పెరుగుతూ వస్తోందని... ఈ రంగంలో విద్య, పరిశోధన, ఉపాధికి పుష్కలమైన అవకాశాలున్నాయని అన్నారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఐఐటీ కాన్పూర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ చంద్ర శ్రీవాస్తవ మాట్లాడుతూ... ఓయూ ఎలక్ట్రికల్ విభాగ ప్రాధాన్యతను వివరించారు. సమకాలీన పరిస్థితుల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ సహా ఆధునిక సాంకేతికతను జోడించటం ద్వారా ఎలక్ట్రికల్ విభాగంలో విప్లవాత్మకైన మార్పులు రావాలని ఆకాంక్షించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు సరికొత్త ఆలోచనలు, పరిశోధనలు, ఆవిష్కరణల ప్రతిపాదనలతో విజయవంతం కావాలని మరో అతిథి, ఓయూ పూర్వ విద్యార్థి గోపాల్ టి.కె కృష్ణ అభిప్రాయపడ్డారు. అంతకు ముందు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమ సమన్వయ కర్త సీనియర్ ప్రొఫెసర్ ఏసు రత్నం రెండు రోజుల సదస్సు ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ విభాధిపతి ప్రొఫెసర్ ఇ. విద్యాసాగర్, కో కన్వీనర్స్ ప్రొఫెసర్ మంజుల, ప్రొఫెసర మంగు ఇతర అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇందిరా ఫెలోస్ ఆధ్వర్యంలో బూత్ క్యాంప్

దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ : మహిళలు అన్ని రంగాలలో మరింత రాణించాలని ఇందిరా ఫెలో కొర్ర గౌతమి అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఇందిరా ఫెలోస్ ఆధ్వర్యంలో బూత్ క్యాంప్ ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనంపల్లి మాజీ ఎంపిటిసి గౌతమి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలను చైతన్యవంతులను చేయడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె కొనియాడారు. మహిళలందరూ ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రత్యేకించి మహిళలు అన్ని రంగాలలో మరింతగా రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ క్యాంప్ సభ్యులు ఏకుల అనిత మంజుల నజ్మ బేగం సరిత పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం
# అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి డిసెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం లోని తర్నికల్ తండా చెందిన రాత్లావత్ సేవియా నాయక్ తండ్రి జాన్యాఅనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడి గురించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో సేవియా నాయక్ కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మృతుడు కుటుంబానికి అన్ని రకాలుగా అండ గా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, తర్నికల్ తండా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్య నాయక్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు రుక్మద్దీన్, కృష్ణ,శ్రీను నాయక్ ,భాస్కర్ నాయక్ ,రాంలల్ నాయక్ వెంకటేష్ నాయక్,నరేష్ నాయక్ ,బాబులల్ నాయక్, సిద్దు నాయక్ ,సోమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్‌పై కేసు హేయమైన చర్య
## రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన
## సాగిస్తుందని ధ్వజమెత్తిన- డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆరోపించారు, ఆయన వార్త జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.



## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కి
## ఉపకార్ ట్రస్ట్ సౌండ్ సిస్టమ్, సిసి కెమెరాలు వితరణ

విశాఖపట్నం వార్త మిర్రర్ : విశాఖలోని ఆరిలోవ దరిహనుమంతువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉపకార్ ట్రస్టు అధినేత, సినీ నిర్మాత, కళాభోజ, నిశ్వార్ధ సేవకులు డా.కంచర్ల అచ్యుత రావు సిసి కెమెరాలు, నూతన సౌండ్ సిస్టమ్ ను శుక్రవారం సమకూర్చారు. ట్రస్టు కార్యాలయ సిబ్బంది నాగు ఆధ్వర్యంలో వాటిని పోలీసులకు అందజేశారు. ఇటీవల ఈ ప్రాంతంలో అవసరమైన సామాగ్రిని మార్పుచేయడానికి ట్రాఫిక్ పోలీసులు చేసిన అభ్యర్ధ మేరకు ఉపకార్ ట్రస్టు నుంచి వెంటనే వాటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు నిరాటంకంగా సేవలందించేందుకు ఉపకార్ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ప్రజా, ప్రభుత్వ సేవలు ఇకపై కూడా కొనసాగుతాయన్నారు. అందునా ట్రాఫిక్ పోలీసులు ప్రయాణీకుల రక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తూ విధులు నిర్వహిస్తారని కొనియాడారు. వారికి ఎప్పుడు ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని కూడా ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద పోలీసు హెచ్చరికలు ప్రతీ ఒక్కరూ పాటించాలని కోరారు. పోలీసులు హెచ్చరికలు పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యం చేరడానికి ఆస్కారం వుంటుందన్నారు. తోటివారికి తమ వంతు సహాయం చేసే విషయంలో ప్రతీ ఒక్కరూ ముందు రావాలని ఈ సందర్భంగా డా.కంచర్ల అచ్యుతరావు పిలుపునిచ్చారు.



## అంతటి ఇస్తారి
## మృతి బాధాకరం-మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే అంతటి ఇస్తారి గౌడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సంస్థాన్ నారాయణపురం అంతటి ఇస్తారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, కొండ గిరి గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పాశం కృష్ణ యాదవ్, గుండమల సతీష్, డాక్టర్ లింగస్వామి, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, చిలువేరు శంకర్, గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన్నాని పరిశీలించిన మండల విద్యాధికారి

డిండి డిసెంబర్ 20 వార్త మిర్రర్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంఈఓ, జీహెచ్ఎం ఇస్లావత్ గోప్యా నాయక్ తెలిపారు. డిండి మండల పరిధిలోని తవక్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి గోప్యా నాయక్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా పాఠశాలలో ఆయన విద్యార్థులకు వడ్డించే బియ్యం, గుడ్లు, స్టాకు గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. మెనూ ప్రకారంగా భోజనం వడ్డిస్తున్నారా, లేదా అనే అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## శికిలమెట్ల వారి వివాహ వేడుకకు
## హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన
## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్-మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో,గ్రామానికి చెందిన శికిలమెట్ల రాములు - మంగమ్మ గార్ల కూమార్తె,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రిపోర్టర్ శికిలమెట్ల ప్రభాకర్ గారి సోదరి హేమలత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి. కొండ గిరి గౌడ్ , రాచకొండ రవీంద్ర చారి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ బిక్షం, డాక్టర్ లింగస్వామి, పాశం కృష్ణ యాదవ్, గుండమల్ల సతీష్, రిపోర్టర్ సుధాకర్, ఉప్పల శీను, మాజీ సర్పంచి ఏర్పుల అంజమ్మ, పాశం రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# అపోలో ఆసుపత్రిలో
# అంబులెన్స్ సర్వీసెస్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో అంబులెన్స్ సర్వీసెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిసీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు దాని వలన కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ఈ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం మరింత ప్రమాదాలను తగ్గిం చేందుకే అపోలో ఆసుపత్రి సిబ్బందికి ఒక అంబులెన్స్ ను ఇవ్వాలని కోరడం జరిగింది వెంటనే వాళ్ళు సానుకూలంగా స్పందించి అంబులెన్స్ ను ఇవ్వడం జరిగింది ఇకపై నుంచి ప్రమాదంలో ఎవ్వరూ ప్రాణాలు కోల్పోకుండా చూడటానికి మరింత ప్రయత్నాలు చేయడం జరుగుతుంది నగర పరిధిలో మొత్తం 18 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి ఈ అంబులెన్స్ మొత్తం స్టేషన్లు పరిధిలో అందుబాటులో ఉంటుంది 1066 నంబర్ కు ఫోన్ చేస్తే వెంటనే అంబులెన్స్ లో ఉన్న పోలీస్ కు ఫోన్ వస్తుంది అందు బాటులో ఉన్న హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరుగుతుంది ముఖ్యంగా ప్రమాదాలలో ఎక్కువగా యువత మృత్యువాత పడుతున్నారు

# బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండించండి

## సిఐటియు,ఎస్ఎఫ్ఐ ఐద్వా,రైతు,కెవిపిఎస్




దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేవరకొండ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు,ఎస్ఎఫ్ఐ, ఐద్వా,రైతు,కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లా గుడ్డతో నిరసన చేపట్టారు. ఈ సందర్భముగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా సహాయ నల్లా వెంకటయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ.... పార్లమెంట్ లో అంబేద్కర్ పేరు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించిన అమిత్ షా, దేవుడి పేరును తరచూ పెడితే స్వర్గం 7 రెట్లు గ్యారెంటీ అని అన్నారు. అంబేద్కర్‌ను అవకాశవాదంగా ఆక్రమించుకుంటూ కూడా ఆయనను కించపరిచే ఆర్ఎస్ఎస్-బిజెపి కులతత్వ మనస్తత్వాన్ని అమిత్ షా వెల్లడించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో అణగారిన వర్గాల హక్కులపై దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని విద్యారంగంలో కూడా మోడీ ప్రభుత్వం బహిరంగంగా దళిత వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తోందని అన్నారు అదేవిధంగా అంబేద్కర్ పట్ల బిజెపి ఆర్య చేసి ఉన్న అసహనాన్ని అమీచ వ్యక్తం చేశారని అన్నారు అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పకనే చెప్పారని అన్నారు దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యలను ప్రజలు ప్రజా సమీక వాదులు ఖండించాలని వారు కోరారు అదేవిధంగా ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రభుత్వ హయాంలో, విశ్వవిద్యాలయాలు కూడా ఆత్మహత్యా క్షేత్రాలుగా దిగజారాయిఅని అన్నారు , ఐఐటిల వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో 56 శాతం ఆత్మహత్యలు అణగారిన కులాలు, తరగతులు మరియు గిరిజన వర్గాలకు చెందిన విద్యార్థులేనినని అంబేద్కర్ వారసత్వాన్ని తుంగలో తొక్కి, కఠోరమైన కులతత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మాత్రమే అంబేద్కర్ పేరును సముపార్జించే బిజెపికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్యం కోసం ప్రజా పోరాడుతాయని.అంబేద్కర్ అసమానమైన వారసత్వాన్ని కాపాడుకోవడంలో అందరూ ముందు వరసలో ఉండాలని భావితరాల భవిష్యత్తుకు రాజ్యాంగం ఒక దిక్సూచి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బిజిలి లింగయ్య, ఆకారం నరేష్, బుడిగ వెంకటేష్, నల్లా శ్రీను, పాతబోయిన జ్యోతి, అబ్రహం,నాగిల్ల శ్రీను భద్రమ్మ,శంకరయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# మిర్యాలగూడలో అమృత్ పథకం పనులు వేగవంతం చేయాలి

## ::: ప్రజారోగ్య శాఖ ఎస్ఇ వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ, డిసెంబర్ 20:- (వార్త మిర్రర్) మిర్యాలగూడలో అమృత్ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని నల్లగొండ జిల్లా ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలో 170 కోట్లతో అమృత్ -2 పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో 85 కోట్లతో డ్రైనేజ్ పనులు చేశామని, వాటిలో మరమ్మత్తులు, గ్యాప్ పూరించడం, కొత్త లైన్లు చేస్తున్నామని తెలిపారు. 26 కిలోమీటర్ల మేర డ్రైనేజ్ గ్యాప్ క్లోజింగ్, మ్యాన్ హెూల్ రిపేర్ చేస్తున్నామని చెప్పారు. 90 కిలోమీటర్లు పైప్లైన్ క్లీనింగ్ చేస్తున్నామని 110 కిలోమీటర్లు కొత్త లైన్లు వేస్తున్నామని తెలిపారు. ఇంటింటికి నల్లాకనెక్షన్ ఇస్తామని కొత్తగా తాళ్లగడ్డ వద్ద 6 ఎమ్ఎల్డి ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 93.4 కోట్లతో మంచినీటి సరఫరా కోసం పనులు చేస్తున్నట్లు తెలిపారు ఇందులో 11 మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని, 96 కిలోమీటర్ల వరకు వాటర్ పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దదేవులపల్లి రిజర్వాయర్ వద్ద ప్రస్తుతం 10 ఎమ్ఎల్డి ఫిల్టర్ బెడ్ ఉందని అదనంగా 20 ఎమ్ఎల్డి ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 8 కిలోమీటర్ల ఫీడర్ లైన్స్, 12 కి.మీ పైప్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో 7వేల నల్లా కలెక్షన్ అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పథకం కింద కేఎన్ఆర్ కంపెనీ పనులు నిర్వహిస్తుందని 5 సంవత్సరాలు నిర్వహణ బాధ్యత వాళ్లదేనని ఆ తర్వాత మున్సిపాలిటీకి అప్పగిస్తారని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఈఈ సత్యనారాయణ, డిఇఇ మనోరమ, ఏఈ సాయితేజ, మున్సిపల్ డిఇఇ వెంకన్న, నరేందర్, కాంట్రాక్టర్ అమరేందర్రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ నాగరాజులున్నారు.



## శాంతినగర్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ సమీపంలో
## ఎంఎస్ కె ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన
# పద్మారావు తనయుడు రామేశ్వర్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20... శాంతినగర్ ఎస్ఎఫ్ఐ స్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ కే ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యాని సెంటర్ ను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు, టిఆర్ఎస్ యూత్ ఐకాన్ తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ స్వయం ఉపాధి పై స్థిరపడడం ద్వారా తాను అభివృద్ధి పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, సిహెచ్ సునీల్ ముదిరాజ్, గుండెల్లి మధుకర్ , శివ, వంజరి వెంకటేష్, పోన్నాల రాజు, నాగులు, శ్రీనివాస్ గౌడ్, హనుమంతు యాదవ్, తదితరులు ఉన్నారు.

# రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం: విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు
# మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది?

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ).. డిసెంబర్ 20 : డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

**తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:**

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులువీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

**నిర్లక్ష్యపు ధోరణి**

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

**యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం**

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

**నాయకులు తీరును మార్చుకోవాలి**

రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత.

**మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.**

సీనియర్ జర్నలిస్ట్
సంగిశెట్టి ధనుంజయ నేత



# ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయం

## ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచిన మాజీ మంత్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## రేవంత్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు సృష్టించినా అంతిమంగా గెలిచేది న్యాయమే

## ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ఉడత ఊపులకు బెదిరేది లేదు

## విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ : బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచడానికి, తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టడానికి ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం జరిగింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేక, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించేందుకే కేటీఆర్ పైన చిల్లర కేసులు పెట్టడం జరిగింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పరువు తీసేలా ఫార్ములా–ఈ వాళ్లతోనే కేసులు వేయించుకున్నావ్. రేస్ జరుపుతామని అగ్రిమెంట్ చేసుకొని మధ్యలో రద్దు చేసినందుకు, వాళ్లు రేవంత్ ప్రభుత్వం మీద కేసు పెట్టారు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీలాంటి చిల్లర గాళ్ల కేసులకు భయపడే వాడు ఎవడూ బిఆర్ఎస్ పార్టీలో లేడు అని ఆయన అన్నారు.ఫార్ములా – ఈ రేస్ తో తెలంగాణ, హైదరాబాద్ కు ఏం 700కోట్లు లాభం వచ్చింది అని తెలిపారు.ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఆయన అన్నారు.ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు దిగుతున్న రేవంత్ సర్కార్ అని ఆయన అన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదు అని ఆయన అన్నారు.ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయం అని తెలిపారు.ఫార్ములా ఈ – కార్ రేసింగ్ తో ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రం, హైదరాబాద్ ఇమేజ్ ను పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ సర్కార్ అని అన్నారు.రేవంత్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు సృష్టించినా అంతిమంగా గెలిచేది న్యాయమే అని ఆయన అన్నారు.లగచర్ల ఘటనలో రేవంత్ సర్కార్ పెట్టిన అక్రమ కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా గిరిజన రైతులందరికీ న్యాయం జరిగింది అని ఆయన అన్నారు.రేవంత్ పాలన వైఫల్యం.. రాష్ట్రంలో దినదిన గండంగా మారిన గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అని ఆయన అన్నారు.గద్దెనెక్కి ఏడాది గడిచినా చోద్యం చూస్తూ విద్యాశాఖకు మంత్రిని పెట్టకుండా పేద పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.కన్నుమిన్నూ కాననితనం.. ఏడాదిగా పాలన చేతగాక రాష్ట్రాన్ని పెంట పెంట చేసింది చాలక.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టింది. ఏదో కేసులో ఇరికించి జైల్లో పెట్టాలని గత ఏడాది కాలంగా మూర?ంగా కుట్రలు చేస్తూనే ఉన్నది అని గుర్తు చేశారు.అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ అన్నారు. తర్వాత జన్వాడ ఫాంహౌస్ అన్నారు. ఇంకోసారి డ్రగ్స్ కేసు అన్నారు. తొత్తు మీడియాతో ఏదో జరిగిపోయినట్టు ప్రచారాలు చేయించారు. అయినా ఎక్కడా ఏం దొరక్క జుట్టు పీక్కున్నారు. ఆఖరికి మహిళా మంత్రిని ఎదుట పెట్టి సభ్యసమాజం తలదించుకునేలా రోత మాటలు మాట్లాడించారు. నీలాపనిందలు వేశారు. చివరికి లగచర్ల కేసులో ఇరికించాలని చూశారు. అయినా ఏమీ చేయలేక ఇప్పుడు ఈ ఫార్ములా రేస్ కేసు అంటున్నారు అని తెలిపారు.ఫ్యాక్షనిస్టు మనస్తత్వాన్ని నిలువునా నింపుకున్న సర్కారు కేసుల కుట్రకు తెరలేపింది. తానే రద్దు చేసిన 'ఈ ఫార్ములా' రేస్ మీద తిరిగి కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. పరిపాలన చేతగాక అరెస్టులు, కేసులతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ఎంతోకాలం సాగవని లగచర్ల రైతులకు బెయిల్‌తోనే స్పష్టమవడం లేద అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని రెచ్చగొట్టాలని చూసినా ప్రజాస్వామ్యయుతంగా న్యాయపరమైన మార్గాల్లోనే ముందుకెళ్తం. ప్రభుత్వాన్ని ప్రజల ముందు నిలబెడుతం. రేవంత్ ఎన్నిరకాల అటెన్షన్ డైవర్షన్ పనులు చేసినా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టం. రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటం అని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివియెన్ రెడ్డి,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ, పల్లా లోహిత్ రెడ్డి,రమావత్ ఉమెందర్ కుమార్,రమావత్ తులిసిరామ్,ఖాదర్ బాబా,అఫోజ్, తరి గోవర్ధన్,గుండాల వెంకట్,శ్రీను నాయక్,తదితరులు ఉన్నారు.





# కేంద్ర మంత్రులను కలిసిన త్రిబుల్ ఆర్ నిర్వాసితులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 20 : చౌటుప్పల్ భువనగిరి వలిగొండ గజ్వేల్ భూ నిర్వాసితులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి వర్యులు నితిన్ జై రామ్ గడ్కారీ నికలిసి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని చేసిన మెమోరండం లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా కేంద్ర మంత్రి గడ్కారీ కి ఇస్తూ,నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల కు మార్చాలని కోరడం జరిగింది.త్రిపుల్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దక్షిణ భాగాన ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చారని, నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ 28 కిలోమీటర్లకి చేయడం వలన చౌటుప్పల భువనగిరి గజ్వేల్ మున్సిపాలిటీ ప్రాంతాలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని, హెచ్ఎండిఏ ప్లాట్లు,విలువైన భూములు,గృహాలు కోల్పోతున్నామని,త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ సౌత్ సైడ్ లాగా ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చి మాకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం మంత్రి స్పందిస్తూ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ పైన పునరాలోచన చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోభూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల



దామోదర్ రెడ్డి,త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్, దబ్బేటి రాములు గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి, కొడారి నర్సింగరావు, మోదుగు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైటీపిఎస్ నుండి 120 మీటర్ల వెడల్పుతో ఫోర్ వే నిర్మాణానికి సర్వే

మిర్యాలగూడ (దామరచర్ల) డిసెంబర్ 20:– నల్లగొండ జిల్లా దామచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నుండి తాళ్ళవీరప్పగూడెం, ఇర్కిగూడెం, వాడపల్లి కి చెందిన రైతుల పంట పొలాల గుండా తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు కేంద్రమైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సరిహద్దు వద్ద నార్కెట్ పల్లి– అద్దంకి జాతీయ రహదారి కృష్ణానది బ్రిడ్జి వరకు 120 మీటర్ల వెడల్పుతో ఫోర్ వే నిర్మించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ అధికారులు, సిబ్బంది, ఇండియా సిమెంట్ యాజమాన్య సిబ్బందితో కలిసి శుక్రవారం సర్వే చేశారు. రహదారి గుండా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో విద్యుత్ ఉత్పత్తి కొరకు మండించే ముడి బొగ్గు, ఫ్లై యాష్ ను రవాణా కొరకు నిర్మిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.



## యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, రాయికల్ యువజన కాంగ్రెస్ పార్టీ తరుపున నల్ల బ్యాడ్జితో నిరసన తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రాయికల్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య రాకేష్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్, గంగాధర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాపురపు రాజు, జనరల్ సెక్రెటరీ జలపతి, మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, సంతోష్, మసూద్, ప్రధాన కార్యదర్శి, మహిళా ఉపాధ్యక్షులు ప్రవళిక, సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య, కొయ్యడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి, తలారి రాజేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, రాము, శివ, రాజేందర్ రెడ్డి, అత్తినేని గంగారెడ్డి, శంకర్, మహేష్, అంజన్న, అశోక్, ప్రసాద్, కిరణ్, సిర్ప సంతోష్, రాంకీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలని డిఈవో కె. రాము ఉపాధ్యాయులకు సూచించారు. రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుకున్నారు. సమయ పాలన పాటించి, అంకిత భావంతో పని చేయాలని, ప్రతి విద్యార్థి కి చదవడం, రాయడం రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. జాతీయ విద్య ప్రవేస్ మూల్యాంకనం లో భాగంగా ఆలూరు, మూటపెల్లి, భూపతిపూర్ లో విద్యా ప్రవీశ్ మూల్యాంకనం కార్యక్రమం సంక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, ప్రధానోపాధ్యాయులు అక్కనపెల్లి సతీష్, సత్యనారాయణ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ

### ::: గంగిడి మనోహర్ రెడ్డి బేటి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్డు రీ–అలైన్మెంట్ కు సంబంధించి ఢిల్లీలో కేంద్ర రోడ్ రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీతో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి భేటీ అయ్యారు. దక్షిణ హైదరాబాద్ చుట్టూ అనుసరిస్తున్న 40 కిలోమీటర్ల దూరాన్ని ఉత్తర దిక్కున కూడా అమలు చేయాలని, చౌటుప్పల్, భువనగిరి మరియు గజ్వేల్ లాంటి పురపాలకలు రెండు ముక్కలు గా విడపోకుండా హెచ్.ఎం.డి.ఏ పరిధి వెలుపల నిర్మాణం జరిగేలా చూడాలని వారిని కోరడం జరిగింది అని మనోహర్ రెడ్డి తెలిపారు. నితిన్ గడ్కరీ ఈ విషయం పట్ల సానుకూలంగా స్పందించి డిజైన్ ప్రాథమికం అని, రేడియస్ మరియు ఇతర విషయాల్లో యూనిఫార్మ్ పాలసీ అమలు అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడమైనద అని తెలిపారు. ఈ భేటీలో మనోహర్ రెడ్డి తో పాటు భువనగిరి జిల్లా రైతులు పాల్గొన్నారు. ఈ భేటికి చొరవ చూపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ప్లీనరీ

## ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యులు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 20 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జిల్లా ప్లీనరీ టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.సభకు అధ్యక్షత వహించిన దేశపాక శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభను ఉద్దేశించి మాట్లాడాడు.పేద ప్రజల కోసం ప్రతినిత్యం ప్రజల్లో పార్టీ ఉంటుందని ప్రొఫెసర్ కోదండరమన్నారు యాదాద్రిభువనగిరి జిల్లా సమస్యలపై మా పార్టీ ఆధ్వర్యంలోప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో జరిగిన సంఘటన గురించి. మాట్లాడుతూ తప్పు చేసిన వ్యక్తులే. అసెంబ్లీని అడ్డుకోవడం చట్ట విరుద్ధమని ఆయన పేర్కొన్నాడు ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికం అవుతుందని. ప్రజాస్వామ్యంలో ప్రజల పైన భారంగా మారుతుందని. ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీలు నడవాలని. ఆయన సూచించారు.కేటీఆర్ ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశాడని చట్టం ప్రకారమే జనం యొక్క సొమ్మును వినియోగించాలి చట్టం చేయకుండా డబ్బులు తీయడం చట్టానికి విరుద్ధం అందుకు చట్టం తన పని చేస్తుందని. చట్టానికి ఎవరు అతీధులు కారని ఆయన ప్రసంగించారు.అంతకుముందు పార్టీ ప్లీనరీని ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ జెండా ఆవిష్కరణ చేశాడు.అనంతరం సభ ప్రారంభించి అమరవీరులకు నివాళులర్పించారు.ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను చైతన్య పరిచారు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు తెలంగాణ జన సమితి పాటుపడుతుందని పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పార్టీ యొక్క క్రమశిక్షణ దశ నిర్దేశం చేశారు పార్టీ పటిష్టకు జిల్లా కార్యవర్గం ప్రజల సమస్యలపై అనునిత్యం జనాల్లో ఉండి జనం సమస్యను పరిష్కరించాలని జిల్లా పార్టీకి సూచించారు పార్టీ అభివృద్ధిపై పార్టీ 12 తీర్మానాలను ఆమోదించింది. రానున్న రోజుల్లో పార్టీ 12 తీర్మానాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తారని ప్రొఫెసర్ కోదండరాం పార్టీకి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో టీజేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మరొకసారి జిల్లా అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాసన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంగాసాని శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షునిగా డాక్టర్ నకరకంటి అశోక్,సహాయ కార్యదర్శిలుగా ఆంజనేయ చారి, మందాల బాలకృష్ణారెడ్డి,నూతనంగా ఎన్నికయ్యారు.అని టీజేఎస్ పార్టీ ప్రకటించిన అనంతరం పార్టీ ప్లీనరీ యొక్క అంశాలను ఆమోదం తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి,టీజేఎస్ నల్లగొండ జిల్లాఅధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు మల్ల యాదయ్య,మండల పార్టీ నాయకులు బలిక నరసింహ,జమ్మి గిరిబాబు,కొత్తపెల్లి గోవర్ధన్,గడ్డం యాదగిరి,అశోక చారి, దయానందం భోజన కళాకారుడు కూన యాదయ్య,తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై వారికి మద్దతు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం



మిర్యాలగూడ, డిసెంబర్ 19:-( వార్త మిర్రర్) : ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై, ఆక్రమించిన వారిని సమర్ధించే, మద్దతిచ్చే వారిపై కఠిన చర్యలు ప్రస్తుత చట్టప్రకారం తీసుకుంటామని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, పోలీసు ఇన్స్పెక్టర్ పి.నాగార్జున హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం, పట్టణ శివారులో ప్రభుత్వ భూములు సర్వే నంబర్ 60, 61, 626లలో గుర్తించామని బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్క ఇంచూ ప్రభుత్వ భూమి ఆక్రమించిన? ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిని భూమి నుండి తొలగించి స్వాధీనం చేసుకుని జరిమానా విధిస్తామని వారు తెలిపారు. కలెక్టర్ గాని అధీకృత అధికారి గాని వ్యక్తి గాని సమూహం గాని ప్రభుత్వ భూములు ఆక్రమించి ఉంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా వెంటనే పోలీసు బందోబస్తుతో ఖాళీ, తొలగించడం జరుగుతుందని తెలిపారు. సెక్షన్ 221 ఆఫ్ బిఎన్ఎస్ ప్రకారం ప్రభుత్వ అధికారి, ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా అడ్డు తగిలితే కఠిన శిక్ష ఉంటుందని, 3 నెలల జైలు శిక్ష, జరిమానా రూ.2,500లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా భూ ఆక్రమణదారులు, వారికి మద్దతు తెలిపిన వారిపై ఎన్క్రొచ్మెంట్ యాక్టు, బిఎన్ఎస్ఎస్ కింద సెక్షన్ 126, 152, 163, 164 బైండ్ ఓవర్, న్యూసెన్స్ షరతులతో కేసులుంటాయని, క్రిమినల్ కేసులు పోలీసులు నమోదు చేస్తారని హెచ్చరించారు.

# గురుకులాలకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ డిమాండ్




మిర్యాలగూడ. డిసెంబర్ 20 :- (వార్త మిర్రర్) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న వివిధ గురుకులాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ గురుకులాలకు రెగ్యులర్ వార్డులను నియమించాలని అన్నారు ప్రస్తుతం పాఠాలు చెబుతున్న టీచర్లను వార్డెన్లుగా కేటాయించడం వల్ల విద్యార్థులకు విద్యను అందించడంలో లోపం జరుగుతుందన్నారు అదేవిధంగా గురుకులాల్లో స్కూల్ టైం టేబుల్ మార్చాలని కోరారు చలికాలంలో విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకు పాఠశాలకు వెళ్లడం సాధ్యం కావడం లేదన్నారు ప్రభుత్వం పెంచిన మెనూ ను తమ ఇష్టానుసారంగా విద్యార్థులకు మెనూ ఇవ్వాలని ఆర్డర్ చేయడం సరైన నిర్ణయం కాదన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరిగిన మెస్ ఛార్జీలను ప్రభుత్వం నిర్దిష్ట మెనూ ను ప్రకటించాలని కోరారు రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు గురుకులాలలో స్కావెంజర్లు లేక శుభ్రత కరువైందన్నారు కావున తక్షణమే ప్రభుత్వం గురుకులాలలో స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు న్యూమాన్ ప్రసన్న కవిత తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ టాపిక్ పై రెండు రోజుల వర్క్ షాప్

## ముఖ్య అతిథిగా డాక్టర్ దాసరి అయోధ్య






రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి : సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ టాపిక్ మీద రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి శేఖర్ బాబు గారు మాట్లాడుతూ కొత్త ఇన్నోవేటివ్ ఆలోచనలకు ఎలా రైట్స్ తీసుకోవాలి ఎలా ఫైల్ చేసుకోవాలో వర్క్ షాప్ ద్వారా అధ్యాపకులు మరియు స్టూడెంట్స్ తెలుసుకోవచ్చు అని చెప్పారు. ఈ వర్క్ షాప్ కు చీఫ్ గెస్ట్ గా వచ్చినటువంటి డాక్టర్ దాసరి అయోధ్య, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిసైన్ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ యొక్క ముఖ్య ఉద్దేశం దాని ప్రాముఖ్యత ఎలా ఫైలింగ్ చేసుకోవాలి రైట్స్ ఎలా పొందాలో సవివరంగా వివరించడం జరిగింది. అంతేకాకుండా అధ్యాపకులకు స్టూడెంట్స్ కి ఉన్న సందేహాలకు సరైన సమాధానం ఇస్తూ మోటివేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కన్వీనర్ అయినటువంటి డాక్టర్ మారగోని వెంకటేశం మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అంటే ప్రొడక్ట్స్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ అని వివరించారు ఈ కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు స్టూడెంట్స్ ఈ వర్క్ షాప్ వల్ల అవగాహన చేసుకుని రైట్స్ కి ఫైల్ చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ జి నాగయ్య మరియు సెక్రెటరీ డాక్టర్ డి ప్రదీప్ కుమార్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పూర్వ ఉపాధ్యాయులు చంద్రమౌళి సార్ తో ఆత్మీయ పలకరింపు

### బాల్యం రోజులను గుర్తు చేసుకున్న- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పూర్వ ఉపాధ్యాయులు చంద్రమౌళి గారిని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని,బాల్యం రోజులను గుర్తుచేసుకొని జ్ఞాపకాలను నెమరువేసుకున్న అనంతరం గత దశాబ్ద కాలంగా గ్రామ అభి .వృద్ధిలో భాగస్వామమైన తీరును గుర్తుచేసుకొని,ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ పరామర్శించారు మాజీ ఎమ్మెల్సీ కర్నె కర్నే ప్రభాకర్ స్వాతి దంపతులు

## అంతటి ఇస్తారి అకాల మరణం బాధాకరం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన అంతటి ఇస్తారి గౌడ్ ఉదయం ఆస్పత్రి లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలవగానే స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ నారాయణపురంలోని అంతటి ఇస్తారి గౌడ్ నివాసానికి చేరుకొని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, ఢిల్లీ వెంకట్ గౌడ్, కంట మహేశ్వర దేవాలయం చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అంతటి ఇస్తారి గౌడ్ అకాల మరణం నన్ను ఎంతగానో బాధించిందని అన్నారు, ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

### ::: ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ, డిసెంబర్ 20 :- (వార్తమిర్రర్): భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పైన పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మిర్యాలగూడ పట్టణంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.భారత రాజ్యాంగాన్ని పదేపదే స్మరించడం ఏ నేరం కిందికి వస్తుందో అని అమిత్ షా దేశ ప్రజలకు తెలపాలన్నారు.అంబేద్కర్ గారి శాస్త్రీయమైన ఆలోచనలు అమలు చేయకుండా ఆశాస్త్రీయమైన మనువాద భావాజాలాన్ని పదేపదే పార్లమెంటులో ప్రస్తావించడం అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనమని అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం గానే అమిత్ షా కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు.మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద,అంబేద్కర్ గారి మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని దీనిని ఉపసంహరించుకోకపోతే భారత దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.10 సంవత్సరాలుగా అంబేద్కర్ ప్రచురణాలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అంబేద్కర్ మీద వాళ్ళకున్న అక్కసుకి నిదర్శనమని అన్నారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మరోసారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్,డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యం.డి.వదూద్,పల్లా భిక్షం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న, నుమాన్ మరియు నాయకులు నాగేశ్వర్ రావు,తరుణ్,చారి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సి.ఎం. కప్ పోటీలకు అల్లిపూర్ విద్యార్థిని ఎంపిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : జగిత్యాల లోని వివేకానంద మినీ స్టేడియం లో గురువారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా మహిళల షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టీ.అనుష ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శేఖర్, పిడి. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

# జగిత్యాలలో ఎల్.ఐ.సి. ఎ.వో.ఐ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఎగుర వేసిన రాజు కుమార్

## సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాం

## ఏజెంట్స్ సమస్యలపై పోరాడుతాం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డులో గల భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజు కుమార్ ఆధ్వర్యంలో సంఘం యొక్క జెండా ఎగుర వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, ఇప్పటి వరకు సాధించిన విజయాలు, చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ జీవిత భీమా సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి పరిష్కారాలు సాధిస్తామని తెలిపారు. ఈ మధ్య కాలంలో సంస్థ ద్వారా జరిగిన మార్పులపై పాలసీ దారులకు, ఎజెంట్ల కు తగు న్యాయం జరగాలని ఇన్సూరెన్స్ రెగ్యు లారిటీ డెవలాప్ మెంట్ ఆర్గ నైజేశన్ ఆప్ ఇండియా నిబంధనల ప్రకారం పోరాటం, ఉద్యమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి



కాంతం, కోశాధి కారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి, అడ్వయిజర్ చుక్క గంగారెడ్డి, ప్రతి నిధులు రౌతు నర్సయ్య, తాటిపెల్లి రాజిరెడ్డి, గొల్లపల్లి రాజేశం, చిలుక లక్ష్మి నారాయణ, ఏనుగు ఆనంద రెడ్డి, పుల్కం జలపతి, రాంపూర్ శ్రీనివాస్, కాసారపు లక్ష్మి నారాయణ, జల్ద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## జగిత్యాల బీఎస్పీ నాయకుల డిమాండ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపోయిందని, అంబేద్కర్ పేరుకు బదులు దెవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పోతారని మాట్లాడి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా తిరును వ్యతిరేకిస్తూ బిఎస్పి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశ హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమానం పరచడమే అవుతుంది అన్నారు. మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదని గుర్తు చేశారు. గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర బహిష్కరణ చేసిన సంగతి మరిచావా హోం మంత్రిగా ఉన్నపుడే గుర్తు చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించిన అమిత్ షాను పార్లమెంటరీ సభ్యత్వాన్ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జగిత్యాల జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్ (న్యాయవాది ), జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, కొత్తూరి శంకర్, ఉండడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వెర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్ సి) ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణీ

శంకర్‌పల్లి ,డిసెంబర్:20 :(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థిని, విద్యార్థులకు చలి నుండి రక్షణ కోసం, చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గురువారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ రాజశ్రీ దంపతులు స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరుతూ వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో అధిగమించి, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. మానవ హక్కుల పరిరక్షణ తమ ధ్యేయం అన్నారు. తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో తాము కూడా భాగస్థులమైఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, మహేందర్, విజయలక్ష్మి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఉన్నారు.



# అంగన్వాడిలో సీమంతాలు, అన్నప్రాసన అక్షరాభ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : ఐసిడిఎస్ జగిత్యాల సీడీపీఓ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జగిత్యాల ప్రాజెక్టు రాయికల్ మండలం లోని వడ్డె లింగాపూర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ సీమంతాలు, ఏడు నెలలు నిండిన పాపకి అన్నప్రాసన, అంగన్వాడి కేంద్రంలో రెండు సంవత్సరాల ఐదు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ గర్భిణీ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు, కిషోర్ బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులు వారికి అందించే సేవలు అంగన్వాడి నుండి పొందే సేవలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, కాలానికి అనుగుణంగా దొరికే పండ్లు తీసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వారీగా వచ్చే మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ శుభ్రతలు పాటించాలని ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, ఆకు పచ్చ రంగులో కల కాయగూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, అయోడిన్ ఉప్పుని వాడాలని, బెల్లంతో ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, ప్రతి ఒక్క గర్భిణీ నాలుగు సార్లు హాస్పటల్ చెకప్ లు చేయించుకోవాలని, రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లలని అంగన్వాడి కేంద్రంలోనే చేర్పించాలని, ప్రవేట్ స్కూలుకు ధీటుగా అంగన్వాడీలోనే పిల్లలకి విద్యాబోధన అందిస్తున్నాము అన్నారు. వారికి ఆటపాటలతో పిల్లల మెదడుకు భారం లేకుండా సులువుగా విద్యను అభ్యసించడం ప్రతి పిల్లలు అభివృద్ధికై అంగన్వాడీ తోడ్పడుతుందని తెలియజేసినారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు కావాలని, ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక సేవను



అందుకోవాలని తెలియజేసశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కస్తూరి, డాక్టర్ సతీష్ కుమార్, స్కూల్ హెడ్మాస్టర్ భాగ్యశ్రీ, గురుకులం పాఠశాల కవిత, సిడిపిఓ మమతా, సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్ గంగాజల, గర్భిణీలు, బాలింతలు, స్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు..

# కన్నులపండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ పవిత్రమైన కార్యక్రమంలో స్వామి మరియు అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దివ్య దర్శనం పొందారు. కళ్యాణోత్సవం సమయంలో స్వామి, అమ్మవార్ల మంగళసూత్రధారణ, తీర్థ ప్రసాదాలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుక అత్యంత ఆధ్యాత్మికంగా సాగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ నారాయణ, ఉపాధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మచ్చ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బాలె శేఖర్, తుమ్మల సదాశివరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ కన్నాక మహేందర్, పురోహితులు శ్రీకాంత్, వేణుగోపాలస్వామి, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రావులపల్లిలో పూజగదిలో దీపం అంటుకొని ఇల్లు ధగ్నం

శంకర్‌పల్లి, డిసెంబర్:20 :(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని రావుల పల్లి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గౌండ్ల మాధవి రోజు మాదిరిగా దీపం పెట్టి తన పని నిమిత్తం బయటికి వెళ్ళగా దీపం కింద పడి బట్టలు అంటుకోవడంతో బీరువాలోకి మంటలు వెళ్లి బీరువాలో ఉన్న బట్టలు తగలబడి చాలా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రూ. 90 వేల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త 14 ఏళ్ల క్రితమే మతిస్థిమితం లేక వెళ్లిపోయాడని ఆమె తెలిపింది. ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి, డిసెంబర్:20 :(వార్త మిర్రర్) : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 4,5 వార్డులలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాలను అనుసరించి సర్వేలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి, వార్డు ఆఫీసర్ వీరకుమార్, ఆనంద్, సోహెల్ ఉన్నారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు హేయమైన చర్య

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది

## బిఆర్ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి: రంగయ్య గారి శ్రీనివాస్



శంకర్‌పల్లి, డిసెంబర్:20 :(వార్త మిర్రర్) : గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగయ్య గారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.



# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి డిసెంబర్:20 :(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. చెత్తను తడి పొడిగా వేరు చేయాలని, చెత్తను ప్లాస్టిక్ డ్రైనేజీల్లో, నాళాలలో వేయకూడదని, బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయరాదు. చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వగలరని కోరారు. ప్రజా మరుగుదొడ్లను వాడండి. పట్టణ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడింది. ప్లాస్టిక్ బదులుగా జూట్, క్లాత్ బ్యాగులను మాత్రమే వాడండని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.